వీలునామా!

యస్. గీతారాణి

ట్టూవున్న కుర్చీలలో నలు
్నరు.
ట్ ప్యాకెట్స్, డ్రింక్స్,
ప్లేట్లు వున్నాయి.
ూద దాడి ప్రారంభిస్తు

్పూన్‌తో చికెన్ బిరియాని
తన మిత్రులవంక చూస్తు

మూర్తి ప్లేటులో చెయ్యి కడిగేసి, ఒక సిగరెట్ ముట్టించి, మళ్ళీ మిత్రులను చూసాడు.

రవి, కిశోర్, వర్మలు తలలు ఎత్తనయినా ఎత్తకుండా తినేస్తున్నారు. నలుగురు మంచి స్నేహితులు.

"రవీ! మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి" మూర్తి మెల్లగా అన్నాడు.

"వై నాట్? తప్పకుండా మాట్లాడు" రవి చెయ్యి కడుక్కుంటూ అన్నాడు. అతను మంచి డిటెక్టివ్ రచయిత. అప్పటికి కిశోర్, వర్మలుకూడా చేతులు కడిగేసుకొని సిగరెట్స్ అందుకున్నారు. వాళ్ళిద్దరూ బిజినెస్ చేస్తున్నారు. మంచి ఆస్తిపరులు.

మూర్తి చిన్నగా నిట్టూర్పు వదలి చెప్పటం మొదలు పెట్టాడు. "ముందు మీకొక కథ చెప్తాను. అదివినండి. భవానీ పట్టణం అనేది ఒక పల్లెటూరు. ఆ పల్లెటూరిలో నారాయణభూపతి అనే జమీందారు వుండేవాడు. అయనకి ఒకేఒక్క సంతానం రమేష్‌చంద్ర.

నారాయణభూపతికి ఒక బావమరిది ఉన్నాడు. అతని పేరు జగన్నాథం. అతనికి ఇద్దరు పిల్లలు శిరీష. శ్రీనాథ్‌లు. శిరీషను రమేష్‌చంద్రకి ఇచ్చి పెళ్ళిచేసేసి, ఆస్తిని హస్తగతం చేసుకోవాలను కుంటున్నాడు జగన్నాథం."

మూర్తి తన మాటల్ని ఆపి మిత్రుల ముఖాలలోకి చూసాడు.

ముగ్గురూ ముఖాలని ఆముదం తాగినవాళ్ళలా పెట్టారు.

వాళ్ళకి తను చెపుతున్న కథపై బొత్తిగా ఆసక్తిలేదని గ్రహించాడు మూర్తి. అయినా తను చెప్పదలచుకున్నది ఆపదలచుకోలేదు.

ప్రారంభించాడు.
నబంటు, తోటమాలి అయిన
ంటి కూతురు, ఒక కొడుకు
రిలో జాబ్ చేస్తున్నాడు.
ంపైన అమితమైన ప్రేమ
శంభూ అంటే మంచి అభి
శంభూ కూతురు వైజయంతి
న రమేష్‌చంద్ర ప్రేమించు

అరిచాడు.
సాదే గాని ప్రశ్నించలేదు

గింపు నాకు తెలుసు.''
రుకోపంతో ప్రశ్నించాడు.

ు చెప్పేకథలో క్రొత్త
జయంతి పూలతోటలలో
ప్రేమ, పెళ్ళి, పిల్లలు.
డిపోవటాలు యింతేగా''
ను.

చెప్తున్న కథను నీలాంటి
అన్నాడు.

వంగాడు.

యే కథకి ముగింపు ఇంచు
ల్లే ఉంటుంది. ఉండి
యిరూపాయలు పందెం

రవి పౌరుషంగా అంటూ, జేబులోంచి వందరూపా యల నోట్లుపది తీసి బల్లమీద పడేసాడు. మూర్తి ఆ నోట్లుతీసి రవి షర్టుజేబులో పెట్టేసి "డబ్బుతో ఈ మూర్తి పందెం కాయడు" అన్నాడు.

"మరి దేనితో?" రెట్టిస్తూ అడిగాడు రవి.

"మాట. మాటతో పందెం. నేను చెప్పేది కథకాదు. కొన్ని అభాగ్యపు జీవితాల వ్యథ. ఆ వ్యథను కథగా మార్చి చెప్తున్నాను. నేను చెప్తున్న కథకు ముగింపు చిత్రమైనది. ఆ ముగింపు నువ్వు రాసేసే కథలలో ముగింపులాంటిది కాదు. మీరు నా కథ ముగింపు విన్నాక ఈరోజునుంచి నా మాటకు బద్ధులై వుండాలి. ఇదే నా పందెం!"

"వ్వాట్? జీవితాంతమూ నీ మాట వినాలా?" శర్మ ముందుకు వంగి అగాడు.

"కాదు. కొద్ది కాలమే"

"అంటే ఎంతకాలం?"

"చెప్పలేను. రోజు కావచ్చు, వారం కావచ్చు. నెల కావచ్చు. నా ఆశయం నెరవేరేవరకూ మీరు నా మాటలకు విలువనివ్వాలి. విలువనిస్తామని మాటిస్తే నేనా కథ చెప్తాను."

"మాటే నీ పందెమన్నావుగా. ముందు మిగిలిన కథ చెప్పు!"

మూర్తి తిరిగి చెప్పటం ప్రారంభించాడు—

"వైజయంతి, రమేష్‌చంద్ర ప్రేమించుకొన్నారు. వారి ప్రేమ సంగతి నారాయణ భూపతికి తెలిసింది. మొదట పేదింటి పిల్లను చేసుకొంటావా అంటూ కొడుకుని మంద లించాడు. కాని రమేష్‌చంద్ర పెళ్ళి అంటూ చేసుకొంటే

నని పట్టుబట్టటంతో పదిమంది
ద, వైజయంతిల పెళ్ళి జరిపిం

ంటను మాని జగన్నాథం,
పోసుకొన్నారు. వైజయంతి
దగ్గరనుంచి మామగారి సేవలు
స్వల్పకాలంలోనే పొందింది.
ందరలో పండంటి కొడుకుని
దలైంది జగన్నాథం కుట్ర.
పసి వాడు రాజేష్ చంద్ర
విస్తే ఆస్తి తమకు లభించదు
ాటి నుంచి రాజేష్ చంద్రను
ం పెట్టారు. కానీ అతని ప్లాన్స్

వాడయినాడు. రమేష్ చంద్ర
నే తమతో ఆ కుర్రవాడిని
వైజయంతికి అది ఇష్టం లేక
తికూడ, మనవడిని తీసుకెళ్ళ
ప్ప లేకపోయేది.
పతి చాలా ఖంగారుగా,
రాత్రి ఆయన వచ్చి మంచి

వేటను వెళ్తుంటే ఆయన
రమేష్ చంద్ర పట్టి కొండి
వెళ్ళటానికి సిద్ధపడినాడు.

కొడుకును, మనవడిని ఒంటిగా పంపలేక కోడలిని జాగ్రత్తగా వుండమని చెప్పి, తనూ వాళ్ళతో బయలుదేరాడు.

వేటకు వెళ్ళిన ముగ్గురు సూర్యాస్తమయం అయినా తిరిగిరాలేదు. జగన్నాథం ఖంగారుపడిపోతూ మనుషులను పంపి ముగ్గుర్నీ వెతికించాడు. వెళ్ళిన వాళ్ళు నారాయణభూపతి, రమేష్‌చంద్రల రక్తసిక్తమయిన దుస్తులతో తిరిగి వచ్చారు.

వేటలో ఆ ఇద్దరితోపాటు రాజేష్‌చంద్రను కూడా ఏదో క్రూరజంతువు పొట్టన పెట్టుకొన్నదని, ఆ పసివాని దుస్తులుకూడా దొరకలేదని చెప్పారు. వైజయంతి ఆ దుర్వార్తను విని తెలివితప్పిపోయింది. ముగ్గురూ ఒకేసారి మరణించటంతో వూరంతా గగ్గోలెత్తిపోయింది..."

మూర్తి తన మాటల్ని ఆపి, జేబులోంచి కర్చీఫ్ తీసి నుదుట పట్టిన చెమటను తుడుచుకున్నాడు.

"మూర్తీ! ఆ తరువాత ఏమయింది? వైజయంతి ఏమయిపోయింది?" శర్మ వుత్సుకతగా ప్రశ్నించాడు.

"చెప్తాను. వైజయంతి మామగారికి, భర్తకు కర్మలు ఘనంగా జరిపించింది. అయితే దురదృష్టం ఆమెనుకూడ చుట్టుముట్టింది. చిన్న వయసులో భర్త పోవటంతో వైజయంతి ఎవడితోనో అక్రమ సంబంధం పెట్టుకొన్నదని పుకార్లు లేచాయి. కాదు జగన్నాథం లేవదీశాడు.

వైజయంతి అన్నయ్య అది భరించలేకపోయాడు. ఉద్యోగానికి శలవు పెట్టుకొని చెల్లెల్ని, తండ్రిని తీసుకు వెళ్ళిపోవటానికి వచ్చాడు. అన్నతో వెళ్ళిపోయేముందు వైజయంతి కోవెలకు వెళ్ళింది. అంతే కోవెలకు వెళ్ళిన ఆమె తిరిగి రాలేదు.

అన్న వూరికి తీసుకువెళ్ళిపోతాడని వైజయంతి తన ప్రియుడితో లేచిపోయింది, అని వూరంతా అన్నారు.

వైజయంతి వెళ్ళిపోయాక నారాయణభూపతి, రమేష్ చంద్ర దెయ్యాలై ఆ భవంతిలో నివాసమేర్పరచుకొన్నారనే మరో వదంతి పుట్టింది. రాత్రుళ్ళు రివాల్వర్ శబ్దాలు, బూట్లశబ్దాలు, ఫలహారాలు చేస్తున్న ధ్వనులు వినిపించటం మొదలుపెట్టాయి.

నౌకర్లు, దాసీలు భయంతో ఆ భవంతివదలి పారిపోయారు. జగన్నాథంకూడా భయంతో మరోఇంటిలో అద్దెకు దిగాడు. ఇప్పుడా బంగళా ప్రతి ఒక్కరిదృష్టిలో దెయ్యాల బంగళా!'' చెప్పటం ఆపాడు మూర్తి.

''మూర్తీ! ఇదంతా నిజమేనా లేక ఇందులో ఏదైనా మిస్టరీ వుందా?''

''నువ్వు వూహించింది కరెక్టు రవీ! రమేష్‌చంద్ర నారాయణభూపతి ఏ జంతువువాత బడలేదు. ఆ ఇద్దర్నీ జగన్నాథం చంపేశాడు. రాజేష్‌చంద్ర మాత్రం ఎలాగో తప్పించుకున్నాడు. అందుకే ఆ పసివాడి దుస్తులు చూపించలేక పోయారు.

అంతేకాదు, వైజయంతిమీద హత్యా ప్రయోగం చేసారు. ఆమె కోవెలనుంచి తిరిగి వస్తుండగా యిద్దరు మనుషులు ఆమె మీదపడి చంపబోయారు. ఆమె ఎలాగో తప్పించుకుని పారిపోయింది.''

మూర్తి మరోగ్లాసు డ్రింక్ తాగేసాడు గటగటా.

తమ ఆస్తిని కాజెయ్యాలని జగన్నాథం కుట్రపన్నుతున్నాడని నారాయణభూపతికి అనుమానంకల్గింది. ఆస్తి వారికి దక్కరాదనే వుద్దేశ్యంతో ఆయన చంపబడటానికి

ముందురోజు లాయర్ హరనాథరావు దగ్గరకి వెళ్ళి యావదాస్తిని తన మనవడికి దక్కేలా, ఆ పుత్రవానికి దక్కని పక్షమందు ప్రభుత్వానికి చెందేలా వీలునామా వ్రాసి, ఆ వీలునామాతో పాటుగా వైజయంతీ, రమేష్‌చంద్రా, శంభూ, అతని కొడుకు అందరూ కలసి తీయించుకున్న ఫోటోను ఒక రహస్య స్థలంలో దాచాడట.

వీలునామా సంగతి ఒక్క లాయర్‌కు మాత్రమే తెలుసు. జగన్నాథం ఆ బంగళా అంతా తిరగేసి వీలునామా కోసం గాలించాడు. కానీ వీలునామా లభించలేదు. అయినా జగన్నాథం తన ప్రయత్నాలను మానుకోలేదు. ఆ వీలునామా పొరపాటున బయటపడితే ఆస్తి అంతా రాజేష్‌చంద్రకుగాని, ప్రభుత్వానికిగాని లభిస్తుంది. ఆ వీలునామా లేకపోతే ఆయనకే ఆస్తి లభిస్తుంది," చెప్పాడు మూర్తి.

"మూర్తీ! నీవు చెప్పేదంతా నిజమైతే ఎవ్వరికీ తెలియని ఈ సత్యాలు నీకెలా తెలిసాయి?"

రవి ప్రశ్నకు మూర్తి కలవరపడుతూ చూసాడు.

"నాకా?... నాకు ఎలా తెలిసాయని ప్రశ్నించవద్దు?"

"నో, వీల్లేదు. ఎవ్వరికీ తెలియని వీలునామా సంగతి నీకు ఎలా తెలిసింది. నారాయణభూపతి వీలునామా వ్రాయించినట్లు లాయర్‌కు, ఆయనకు మాత్రమే తెలుసునన్నావు. మరి ఆ గుప్త రహస్యం నీకెలా తెలిసింది? వైజయంతి చావునుంచి రక్షింపబడినట్లు ఎవ్వరికీ తెలియదు. అలాంటిది నీకు ఎలా తెలిసింది? నారాయణభూపతి, రమేష్‌చంద్ర, జంతువులవాత బడలేదని నీకు ఎలా తెలిసింది? రాజేష్‌చంద్ర ఇంకా బ్రతికి వున్నట్టు నీకెలా తెలుసు?" రవి బల్లగుద్ది మరీ అడిగాడు.

ఆతన్ని బలపరుస్తూ "అవును,

ున పందెం మాటను విస్మ
ముగింపు రవి వూహించినట్లు
కట్టుబడి వుంటానని ప్రతి
క మీరు నా మాటకు ఎదురు
: తగిన సమయం వచ్చినపుడు

ూ ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు

స్తారనే ఆశిస్తాను. మీరు
పు భవానీ పట్టణం రావాలి.
మా మనం సంపాదించాలి"

ఏం చేస్తాం. రాజేష్‌చంద్ర
ాడు ఎక్కడున్నారో తెలి

ాం! ముందు వీలునామా ఆ
ం చూడాలి. అదికాని వాడి
పారేసి ఆస్తినంతటిని తన
నామాతో పాటుగా, ఆ
లి. ఇది నా ఒక్కడితో
కావాలి! అందులో నీవు
నీ హెల్ప్ తప్పకుండా
ఆశగా రవి ముఖంలోకి

"మూర్తీ! నీతో భవాని పట్టణం రావటానికి మాకు అభ్యంతరం లేదు. కాని చిన్న సందేహం" అన్నాడు రవి.

"ఏమిటి రవీ?"

"నారాయణభూపతి వీలునామా లాయర్ చేత వ్రాయించాడు కదా. ఆ లాయర్‌కి ఆయన తన భయాన్ని గురించి చెప్పివుండవచ్చు. మరి ఆయన రమేష్‌చంద్ర, రాజేష్‌చంద్ర చనిపోయారని తెలుసుకొని వీలునామా సంగతి పోలీసులకి ఎందుకు చెప్పలేక పోయాడు?"

"కరెక్ట్‌గా ప్రశ్నించావు రవీ! ఆ లాయరే బ్రతికి వుంటే ఈ రోజు నేను మీకు ఈ కథ చెప్పేవాడిని కాను. వీలునామా వ్రాసిన రాత్రే ఆయన తన కొడుకు వుంటున్న వూరు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వస్తూ ఆయన కూడా కారు ఆక్సిడెంట్‌లో మరణించాడు. ఆయన పోవటంతో వీలునామా గురించి ఎవరికీ తెలిసే అవకాశం లేక పోయింది."

"అదే అదే అడుగుతున్నా. ఆ లాయర్‌తో సమాధి అయిపోయిన వీలునామా చరిత్ర నీకెలా తెలిసింది?"

"ప్లీజ్! నన్ను ఏం ప్రశ్నించకండి. మిత్రులుగా నాకు హెల్ప్ చెయ్యండి. వీలునామా బయట పడితే అన్నీ మీకే తెలుస్తాయి."

2

మూర్తి, రవితో కలసి అతని ఇంటికి బయలుదేరాడు.

రవి పెద్దగా డబ్బున్న వాడుకాడు.

అతని జీతం అతని ఇంటికి సరిపోతుంది.

భార్య, అతనే కాబట్టి ఏ చీకూ చింతా లేకుండా గడిపేస్తున్నారు.

తెరచి లోపలకి వస్తూండగా
ు వినిపించింది.
ర్తి వైపు చూసాడు.
చూసాడు.
టితం చెయ్యలేదు.
ుగు పెట్టాడు.
భార్య ఒడిలో కూర్చొని

ిలిక్కిపడి భర్తను, మూర్తిని

ండగానే ఆమె ఒడిలోంచి
చేతుల్లో వాలిపోయాడు

ముద్దు పెట్టుకొన్నాడు.
మయ్యా?'' బాబు, రవిని

ఏదో చెప్పాడు.

ాని బాబు ముద్దుగా రెండు
డాడీ'' అన్నాడు.
చూసాడు.

చ్చింది.
డీ'' అంది.

ాట తరువాత. ఈ బాబు

ంతలో మూర్తి చెప్పాడు.

"రవీ! ఈ బాబు పేరు రాజా. ఒక అనాథ. ఈమధ్య కొద్ది రోజులు నాతో పాటే హోటల్‌లో భోంచేసేవాడు. నన్ను 'మామయ్యా' అని పిలుస్తుండేవాడు. ఈ రెండు రోజులుగా రాజా కనిపించటం లేదు. ఈ రోజు చెల్లాయికి కన్పించి వుంటాడు."

"ఆఁ అవునండీ. పాపం! ఆకలికి ఏడుస్తుంటే లోపలికి లిచి అన్నం పెట్టాను. మనకు ఎలాగో పిల్లలు లేరు. రాజాని ఇంట్లో వుంచేసుకొందామండీ" అంది జయంతి.

అతనికి ఏం చెప్పాలో తోచలేదు.

తమకు పెళ్ళి అయి నిండా ఆరునెలలు కాలేదు.

జయంతి ఇక పిల్లలే పుట్టరన్నట్లు అంటుంటే అతనికి చాలా వింతగా అనిపించింది. అయినా పైకి ఏమీ అనలేక పోయాడు.

మెత్తని మనసుగల రవికి భార్యను నొప్పించటం ఇష్టం లేదు.

"నీ ఇష్టం జయా, రాజాను ఇక్కడే వుండనీ" అని స్నానానికి లేచాడు.

మూర్తి బాబుని క్రిందకు దింపి "చెల్లాయ్! రేపు మేము భవానీ పట్టణం వెళుతున్నాం" అన్నాడు.

"భవానీ పట్నమా?"

జయంతి భయంగా ఏదో అనబోతుంటే, రవి తువ్వాలు కోసం వచ్చాడు.

"ఏమిట్రా మీ చెల్లాయ్‌తో మాట్లాడుతున్నావు!"

"మన ప్రయాణం గురించే చెప్తున్నా."

"అదా చెప్పు, చెప్పు. నీ మాటంటే మీ చెల్లెలికి గురి చాలా ఎక్కువ. నేనేకాని ముందుగా చెప్తే,

అమ్మో ఆ దెయ్యాల మధ్యకు వెళతారా? వీల్లేదు అంటుంది."

రవి భార్యను చిలిపిగా చూస్తూ అని, తువ్వాలుతో వెళ్ళిపోయాడు.

మూర్తీ, జయంతి ఒకరి ముఖాలు ఒకరు చూసు కుంటూ వుండిపోయారు.

3

ఆ మర్నాడు మిత్రులు నలుగురూ జీప్‌లో భవానీ పట్టణం బయలుదేరారు.

రాజావస్తానని గోలచేస్తే, రవి ఆ పనివాడిని మాట లతో మరిపించి వుంచేసాడు. సరిగ్గా రెండు గంటలవు తుండగా భవానీ పట్టణంలోకి ప్రవేశించారు. జీప్‌ని తిన్నగా బంగళావైపే పోనిచ్చారు.

బంగళా ముందున్న స్థలంలో బాగా చెట్లు పెరిగి పోయి వున్నాయి.

ఏ సంరక్షణ లేకపోవటంతో చెత్తా, చెదారంతో నిండి పోయి వుంది అంతా.

మూర్తి జీప్‌లోంచి క్రిందకు దిగి గేటు తెరిచాడు.

జీప్‌ని ఓ వారగా ఆపి, మిగిలిన ముగ్గురూ సామాను లన్నీ క్రిందకు దించారు.

మూర్తి బంగళా తలుపులు తెరిస్తే మిగిలిన వాళ్ళు సామానులతో లోపలికి నడిచారు. పెద్దహాలు బూజుల మయంతో వుంది.

హాలుకి ఎడంవైపు మేడమెట్లు కనిపిస్తున్నాయి.

హాలు మూడువైపులా గదులున్నాయి.

"రవీ! భూత్ బంగళాలా వుందికదా!" కిషోర్ చుట్టూ చూస్తూ అన్నాడు.

రవి అవునన్నట్లు తలవూపి "ముందు సామాన్లు విప్పి, భోజనాలు కానిచ్చి, ఆ తరువాత బంగళాని గురించి ఆలోచిద్దాం!" అని అన్నాడు.

మేడమీద నాలుగు గదులలో నలుగురూ బెడ్డింగ్‌లు పరిచేరు.

ఉదయంనుంచి ఒకరి తరువాత ఒకరు డ్రయివింగ్ చేయటంతో బాగా అలసిపోయారు నలుగురు.

ఆ రాత్రికి ఎలాంటి పరిశోధనలు జరపవద్దని రవి అనటంతో వెంట తెచ్చుకున్న పదార్థాలు తిని, అంతా నిద్ర కుపక్రమించారు.

4

రవి పక్కమీదవాలి కళ్ళు మూసాదేకానీ, నిద్రాదేవి అతన్ని వరించటంలేదు. అతని మదిలో యెన్నెన్నో ప్రశ్నలు వుదయిస్తున్నాయి.

కానీ వాటికి సమాధానాలు శూన్యం!

సమాధానాల కోసం ఆలోచిస్తే తల బ్రద్దలై పోతున్నదేకాని సమాధానం లభించటం లేదు.

అటు మూర్తికికూడా నిద్ర రావటంలేదు.

పక్కమీద అటూయిటూ దొర్లుతున్నాడు.

చేతివాచీ సరిగ్గా పదకొండు చూపిస్తున్నది.

అంతలో ఎవరో మేడ ఎక్కి వస్తున్నట్లుగా కిర్, కిర్ మంటూ బూట్లధ్వని వినిపించింది.

మూర్తి టక్కన లేచి కూర్చున్నాడు.

ఒక్కొక్క మెట్టు ఎక్కుతున్న ధ్వని వినిపించసాగింది అతనికి.

అన్ని తలుపులు వేసి వుండగా లోపలకు వస్తున్నది ఎవరు?

్యలు వున్నాయా?

నా ఇలా ఆలోచిస్తున్నది.

తను నమ్మలేదు.

్తున్నది? తనే స్వయంగా

గదివైపే రాసాగింది.

ున్న రివాల్వర్ తీసి, లేచి

దాకావచ్చి ఆగిపోయింది.

ర్ పట్టుకొని, మరో చేత్తో

గా కనిపించలేదు.

చూసాడు.

కొని వుంది.

అతని కళ్ళుబడలేదు.

ెలుపులు తీసేసరికి బూట్లు

పారిపోయాడు?

ండగా కిషోర్ గదిలోంచి

గాబరాగా అతని గదివేపు

ెరుచుకువచ్చి "దెయ్యం!

్తరిని చూసి అతన్నివాటేసు

్నించకుండానే రవి, శర్మ

ుంగారుగా ప్రశ్నించాడు.

!" కిషోర్ కంపిస్తున్న

“ఎక్కడ కనిపించింది?”

“నారాయణభూపతి కనిపించాడు.”

“అబద్ధం! నేను నమ్మను.” మూర్తి ఖచ్చితంగా అన్నాడు.

“నువ్వు నమ్మవు. కాని ఇది నిజం! ముందు బూట్ల చప్పుళ్ళు, నవ్వులు వినిపించినా నేను బెదరలేదు. కాని నా కిటికీ ఎవరో కొట్టేసరికి తీసాను. అంతే! స్థాణువులా నిలిచిపోయాను. జమీందారీ దుస్తుల్లో ఒకవృద్ధుడు నిలిచివున్నాడు. నన్ను చూసి చిన్నగానవ్వి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళాక తెలివి తెచ్చుకుని అరిచాను!”

కిషోర్ ముఖంనిండా చెమటలు పట్టేసాయి. అతని శరీరమంతా భయంతో కాబోలు చిన్నగా కంపిస్తున్నది.

“కిషోర్! అన్నీ తెలిసిన నేనే బూట్ల శబ్దానికి జడిసిపోయాను. కొత్త మనిషినిచూసి నువ్వు జడవటంలో తప్పులేదు. ఆ ముసలాడు మాత్రం నారాయణభూపతి కాడు,” అన్నాడు మూర్తి.

“ఎవరో మనిషంటావు. మనిషే అయితే నీ చేతులతో నీవే తలుపులు వేసావుకదా! అవ్యక్తి నా కిటికీ దగ్గర ఎలా ప్రత్యక్షమైనాడు. అతదేం దేవుడుకాడు. దెయ్యం కాబట్టి లోపలికి రాగలిగాడు.”

“కిషోర్ నీ వాదన సరయినది కాదని కొద్దిరోజుల్లో ఋజువుచేస్తాను. దయచేసి ఎవరి రూమ్స్‌లోకి వాళ్ళు వెళ్ళండి!”

“అదికాదు మూర్తీ...”

రవి ఏదో చెప్పబోతుంటే “ప్లీజ్! నామాటకు ఎదురు చెప్పకండి!” అంటూ మూర్తి తనగదిలోకి వెళ్ళిపోయాడు.

ంసి, తన గదిలోకి వచ్చి తలు
మీద కూర్చుని సిగరెట్ వెలి

డిసాను.
ోసారి మననం చేసుకున్నాడు.
మూర్తి ఎవరు? ఈ ఇంట్లో
తెలిసాయి?

ోచిస్తూ కూర్చున్నాడో గాని
చురుక్ మనిపించేసరికి 'అబ్బా'
ి, కాలిన వేళ్ళకు బర్నాల్
ుకు లేచి బాగ్ దగ్గరికి నడవ

దిగుతున్న ధ్వని వినిపించింది.
ఆతని చేయి రివాల్వర్ మీద
ొన్నది.

కుంటూ, తలుపులు మెల్లగా

ుదిగుతున్నాడు.

ఖుంది.
డు? ఎందుకు వెళుతున్నాడు?
ఖుంచిన ప్రశ్నలు.
రచి బయటకి నడిచాడు.

ండా ముందుకు సాగిపోతు

ఁడుస్తున్నాడు.
కనిపించింది.

మూర్తి ఆ చెరువులోకిదిగి ఒడ్డు చేరుకున్నాడు.

అతను కొద్దిదూరం వెళ్ళాక రవి తనూ చెరువులోకి దిగి మూర్తిని అనుసరించాడు.

కొద్దిదూరంలో చిన్న పెంకుటిల్లు కనిపించింది.

మూర్తి ఆ ఇంటిదగ్గరకు వెళ్ళి మెల్లగా తలుపుతట్టాడు.

అతను కొట్టిన కొద్ది క్షణాలకే తలుపులు తెరుచుకున్నాయి.

మూర్తి ఇంటిలోపలికి వెళ్ళిపోయాడు.

రవి గబగబా ఆ ఇంటి దగ్గరకువచ్చి, తలుపులోంచి చూసాడు.

కాని తలుపు వేసివుంది.

అతను కిటికీ దగ్గరకు వెళ్ళాడు.

కిటికీ రెక్కలు రెండూ దగ్గరగా చేరవేసి వున్నాయి.

కొద్దిగా వంగి లోపలికి చూసాడు రవి.

ఒక వృద్ధుడు, మూర్తి ఎదురుగా కూర్చొని కన్నీరు కారుస్తున్నాడు.

మూర్తి మౌనంగా అతన్ని వోదారుస్తున్నాడు.

రవికి మతిపోతున్నట్లయింది.

ఎవరా వృద్ధుడు? మూర్తికి, అతనికి ఏం సంబంధం వుంది?

అతను ఆలోచిస్తూనే వాళ్ళని చూస్తున్నాడు.

"కిషోర్ అప్పుడే బెదిరిపోతున్నాడు. వాడు, వర్మ ఆ ఇంట్లో ఎక్కువ కాలం వుండలేరేమో. రవిలో గుండె ధైర్యం చాలా వుంది. వాడు బెదిరిపోతాడనుకోను..."

రవికి ఆవేశం పొంగిపోయింది.

మూర్తి ఏదైనా కుట్రపన్నుతున్నాడా?

అంతలోనే తన వూహాకు తనని తనే తిట్టుకొన్నాడు.

మూర్తి అలాంటివాడు కాడు.

రవి తన ఆలోచనలని ఆపి, ఆ ఇద్దర్నీ చూసాడు.

"ఇంక వెళ్ళిరానా?"

"అప్పుడేనా?"

"ఇంకా ఆలస్యమైతే రవిగాడు లేచి కూర్చుంటాడు. వాడసలే క్రైమ్ రచయిత. నేను లేకపోవటం చూస్తే డిటెక్షన్ ప్రారంభిస్తాడు."

మూర్తి నవ్వుతూ అని లేచి నిలబడ్డాడు.

తను ఇంకా అక్కడే నిలబడటం శ్రేయస్కరం కాదని తెలుసుకొని, రవి బంగళాకి నడిచాడు.

5

ఆ మర్నాడు ఎనిమిది గంటలకు లేచాడు రవి.

మూర్తి చిక్కటి కాఫీ కలిపి తెచ్చి ఇచ్చాడు.

కాఫీ కప్పు అందుకొంటూ "రాత్రి ఎక్కడైనా వెళ్ళావా?" అని అడిగాడు.

"ఏం నేను ఎక్కడైనా వెళ్ళినట్లు రాత్రి కలగన్నావా!" మూర్తి చిరునవ్వుతో ప్రశ్నించాడు.

రవి ఇంకేం మాట్లాడలేకపోయాడు.

"మీరు ముగ్గురూ జగన్నాథం ఇంటికి వెళ్ళిరండి. మీరే వచ్చినట్లు చెప్పండి.

నా పేరు మాత్రం పైకి రానీయవద్దు!"

"నువ్వో?"

"నేను రాను. ఎందుకూ అని ప్రశ్నించవద్దు. అక్కడ నా పేరు బయట పెట్టవద్దు!"

మూర్తి రవి చేతిలో ఖాళీ కప్పు అందుకొని లోపలికి వెళ్ళిపోయాడు.

అతనితో వాదించి లాభంలేదని తెలుసుకొని, ముగ్గురూ డ్రెస్స్ చేసుకొని జగన్నాథం ఇంటికి బయలుదేరారు.

శ్రీనాథ్, శిరీష, జగన్నాథం ముందు గదిలోనే కూర్చొని వున్నారు.

రవిని మిగిలిన వాళ్ళను చూసి "ఎవరు మీరు?" అని ప్రశ్నించాడు శ్రీనాథ్.

రవి తమను పరిచయం చేసుకొన్నాడు.

"మీరు దెయ్యాల బంగళాలో వున్నారా? చాలా ఆశ్చర్యంగా వుందే!" శిరీష, రవినే చూస్తూ భయంగా అంది.

రవి పెర్సనాలిటీ శిరీషను ముగ్ధురాలని చేసింది.

"అబ్బాయిలూ! మీరు అమాయకుల్లా వున్నారు. ఆ దెయ్యాల కొంపలోంచి త్వరగా బయటపడండి. లేదా మీరు నలుగురూ చావును కొని తెచ్చుకొంటారు!"

జగన్నాథం హెచ్చరిస్తున్నవాడిలా అంటుంటే రవి గతుక్కుమన్నాడు.

మూర్తి చెప్పినట్లుగానే తాము ముగ్గురే వచ్చామని చెప్పారు. మరి ఈ ముసలాడు నలుగురంటున్నాడు... అంటే...ఇందులో ఏదో మిస్టరీ వుందన్నమాట.

రవికి ఇంకా అక్కడ వుండాలనిపించక "వెళతాం" అని అన్నాడు.

శిరీష అతనిమీద మక్కువ కొద్ది కాఫీ ఇచ్చి పంపింది.

ముగ్గురూ బయటపడ్డాక, రవి కొద్దిదూరం నడచి, రుమాలుకోసం జేబులో చెయ్యిపెట్టి "అరే! రుమాలు మర్చిపోయాను. ఇప్పుడే వస్తానుండండి" అని తిరిగి జగన్నాథం ఇంటికి బయలుదేరాడు.

ముందుగదిలో ఎవరూ కనిపించలేదు.

సోఫామీద మడత పెట్టిన రుమాలు కనిపించింది. దాన్ని తీసుకొని జేబులో పెట్టుకోబోతుండగా, జగన్నాథం గదిలోంచి నవ్వు వినిపించింది.

రవి మెల్లగా ఆ గది ముందుకొచ్చి 'కీ'హోల్ లోంచి లోపలకి చూసాడు.

జగన్నాథం, శ్రీనాథ్ ఒక టేప్ రికార్డర్ ముందు కూర్చొని వున్నారు.

రవి భృకుటి ముడిపడింది.

టేప్ రికార్డర్‌లోంచి ఏవేవో ధ్వనులు వినిపిస్తున్నాయి.

రవి రెండు క్షణాలు అలాగే విని ముందుగదిలోకి వచ్చాడు.

అప్పుడే శిరీష ఎదురుపడింది.

"హల్లో మళ్ళీ వచ్చారా?" అంది ఉత్సాహంగా రవిని చూస్తూ.

"నా కర్చీఫ్ మరచిపోయాను. తిరిగి తీసుకు వెళుతున్నాను."

"రవీ! ఈ ఫ్యూరినుంచి వెళ్ళిపోవటం మంచిది."

"ఏం? ఎందుకూ?"

"ఆ దెయ్యాల బంగళాలో మీరు సమాధికావటం నాకిష్టంలేదు!"

"నాకూ నిన్ను వదలి వెళ్ళటానికి ఇష్టం కలగటం లేదు" రవి చిలిపిగా అన్నాడు.

శిరీష కళ్ళలో సన్నని మెరుపు కదలాడింది.

"ఈజిట్!" అంది.

"ప్రామిస్."

రవి చనువుగా ఆమె చేతిని అందుకొని, తన చేతిని వేసి సన్నగా నొక్కాడు.

శిరీష అతని చేతిని ముద్దు పెట్టుకోబోతున్నంతలో "చెల్లాయ్!" అని పిలిచాడు శ్రీనాథ్ లోపలనుంచి.

"రవీ! రేపు మధ్యాన్నం ఇంటికిరా!" శిరీష గబగబా చెప్పి, వెళ్ళిపోయింది.

6

ముగ్గురూ మాట్లాడుకొంటూ బంగళాకి చేరుకొన్నారు.

మూర్తి వంట రెడీగా వుంచాడు.

ముగ్గురూ రాగానే వడ్డన ప్రారంభించాడు.

గబ, గబా భోజనాలు చేసేసి, ఇల్లంతా సోదా చెయ్య ప్రారంభించారు నలుగురూ.

చాలా గదులకు తాళాలు వేసి వుంటే అవి పగలగొట్టి కూడా వెతికారు. కొన్ని గదుల్లో పుస్తకాలు, చెత్త, చెత్త సామానులు వున్నాయి. అంతా వెతికి, వెతికి విసిగి పోయారు.

"ఏ వీలునామా లేదు. అంతా నీ పిచ్చి" కిషోర్ చిరాగ్గా అన్నాడు.

"లేదు. వీలునామా ఇక్కడే... ఈ గదుల్లోనే..." మూర్తి ఏదో అనబోతుండగా కిటికీ దగ్గర ఏదో చప్పుడైంది. నలుగురూ పరుగున కిటికీ దగ్గరకి వచ్చేసరికి నల్లటి ముసుగు ఆకారం పరిగెడుతున్నది.

రవి జేబులోంచి రివాల్వర్ తీసి, ఆ ఆకారం కాలికి తగిలేలా షూట్ చేసాడు.

బుల్లెట్ ఆ ఆకారం కాలిలో దిగబడింది.

ఆ ఆకారం కాలు పట్టుకొని పరిగెట్టింది.

రవి బయటకి వచ్చి, ఆ ఆకారంకోసం వెతికాడు.

శ్యమైపోయింది.
మాసాడు కాని ఎవ్వరూ

ంచడు'' అని అన్నాడు

గదుల్లో ఎక్కడో దాగి
ాళం పెట్టేద్దాం. వాడే
ంటకొస్తాడు.''
ముండవచ్చుగా!''

అన్న సంగతి మరచి

చుకు పోయినట్లేనా?''

డు. ఇక అంతా ఎవరి
ళ్ళి అన్నీ చూద్దాం!''
తన గదిలోకి వెళ్ళి

వెళ్ళి చూసాడు.
మే రక్తపు చుక్కలు
చలేదు.

పండా గుడ్డకట్టి వుంటూ
ోకి వచ్చేసి, పక్కనై

లేదు అతనికి.
వేధించుకు తింటు
దో బోధపడటంలేదు

కిషోర్‌కు కనిపించిన ఆకారం ఎవరిది?

మూర్తి కలుసుకొన్న మనిషి ఎవరు? మూర్తికి అతను ఏమౌతాడు? రివాల్వర్‌తో కాల్చబడ్డ ఆకారం ఎవరిది?

ఆ ఆకారం దెయ్యం మాత్రం కాదు.

ఆత్మలకు రక్తంరాదు. మరి ఆ మనిషి ఎవరు?

ఒకదాని వెనుక ఒకటి ప్రశ్నలే కాని జవాబులు శూన్యం.

ఆఖరికి వుదయాన్నే మూర్తితో అతను కలుసుకొన్న వ్యక్తిని గురించి అడగాలని నిర్ణయించుకొని బలవంతాన కళ్లు మూసాడు.

7

మగతగా నిద్రపోబోతుండగా రివాల్వర్ పేలిన ధ్వని, ఆ వెంటనే మూర్తి వేసిన హృదయవిదారకమైన కేక, రవి నిద్రని చెదరగొట్టేసాయి.

టక్కన లేచి రివాల్వర్ అందుకొని తలుపులు తీసాడు.

అప్పుడే అతనికి వర్మా, కిషోర్ ఎదురుపడ్డారు.

ఎక్కడ అయితే రవి ఒక ఆకారాన్ని రివాల్వర్‌తో కాల్చాడో, అదే ప్రదేశంలో మూర్తి రక్తపు మడుగులో పడి కనిపించాడు.

ముగ్గురూ శిలా ప్రతిమల్లా నిలిచిపోయారు.

అరగంట క్రిందట తమతో మాట్లాడిన మూర్తిని అలా రక్తపు మడుగులో చూస్తూంటే, ముగ్గురికీ మతులు పోతున్నట్లు అయింది.

రవి వెర్రిగా మూర్తి శవాన్ని చూస్తున్నవాడల్లా అతని చేతి వ్రేళ్ళను చూస్తూ అలాగే చూపు నిలిపేసాడు.

అతను కుడిచేతి రెండు వ్రేళ్ళను, ఎడం చేతి రెండు వ్రేళ్ళను కలిపివుంచి మరణించాడు.

"కిషోర్! ఇది హత్య. మూర్తి పిచ్చిగా ఈ భవంతిలో దెయ్యాలు లేవని అన్నాడు. ఫలితం దెయ్యంచేత చంపబడ్డాడు. ఏదిఏమైనా పోలీస్ రిపోర్ట్ ఇవ్వాలి. నేను వెళ్ళి ఇనస్పెక్టర్‌ని తీసుకొస్తాను" వర్మ రుమాలుతో కళ్ళు తుడుచుకొని, బయటకి నడిచాడు.

రవి, మూర్తిమీంచి చూపుల్ని గదుల వైపుకు పోనిచ్చాడు. వరుసగా వున్నాయి గదులు.

రెండూ + రెండు = నాలుగు.

అంటే మూర్తి వుద్దేశ్యం ఏమిటి? హంతకుడు అతన్ని రివాల్వర్‌తో కాల్చివేసి, నాలుగో గదిలోంచి పారిపోయాడా?

ఏ నాలుగో గది? ఎడమవైపుదా? కుడివైపుదా?

రవి, కిషోర్ ఎగురుగా పరిశోధన చెయ్యటానికి ఇష్టపడలేదు.

మూర్తి చావుతో అతను చాలా బెదిరిపోతున్నవాడిలా కనిపిస్తున్నాడు.

రవి మౌనంగా శవాన్ని చూస్తూ కూర్చున్నాడు. పావు గంటకి వర్మ, ఇన్‌స్పెక్టర్‌తో కలిసివచ్చాడు.

పోలీస్ డాక్టర్, ఫోటోగ్రాఫర్, ఫింగర్ ప్రింట్స్ ఎక్స్‌పర్ట్స్ అంతా వచ్చి తమ తమ పనులు ముగించుకొంటున్నారు.

"మీరు ఈ బంగళాగురించి పూర్తిగా తెల్సుకోకుండా ఎందుకొచ్చారు?" ఇనస్పెక్టర్ ముగ్గుర్ని ప్రశ్నించాడు.

"మేము ఈవూరు పిక్నిక్ వేసుకున్నాం. ఇక్కడికి వచ్చాక దెయ్యాలున్నాయని తెలిసింది. మాలో యెవ్వరికి దెయ్యాలభయం లేకపోవటంతో ధైర్యంగా వున్నాం.

రేపు వెళ్ళిపోదామను కొంటుండగా ఈఘోరం. జరిగి పోయింది.''

''ఇతనికి విరోధులు ఎవరయినా ఇక్కడ వున్నారా''

''లేరనే నా నమ్మకం!''

''ఇతను ఎలాంటివాడు?''

''మూర్తి పరిచయం నిండా రెండు నెలల క్రిందటే. మంచిహృదయం కలవాడు కావటంతో మాతో కల్సి పోయాడు. ఎవరికీ హాని చేసేవాడు కాదు'' రవి బాధగా అన్నాడు.

''ఇన్స్పెక్టర్! మూర్తిని దెయ్యమే చంపిందంటారా'' కిషోర్ భయంగా అడిగాడు.

''చూడండి మిస్టర్. ఈ ఇంట్లో జమీందారు, ఆయన కొడుకు, మనవడు వేటలో చనిపోయారు. జమీందారు కోడలు ఎవరితోనో పారిపోయింది. వారి యావదాస్తి ప్రస్తుతం మా అధీనంలోవుంది. జమీందారు కోడలు ఏమయింది తెలిసాక, ఆ ఆస్తిని జమీందారు బావమరిదికి ఇవ్వాలి. జమీందారుకు అతను తప్పించి మరెవ్వరూ లేరు. ఆ జమీందారు, ఆయన కొడుకు దెయ్యాలయినారని అంతా చెప్పుకుంటూరు. మీరు వెంటనే యిక్కడనుంచి వెళ్ళిపోండి.'' ఇన్స్పెక్టర్ చెప్పి శవాన్ని మార్చురీకి పంపించేసి, వెళ్ళిపోయాడు.

''రవీ, మనం వెంటనే బయలుదేరుదాం!''

''ఎక్కడికి కిషోర్?''

''మన వూరికి.''

''దెయ్యాలకి జడుస్తున్నారా?'' వెటకారంగా అడిగాడు రవి.

"మనుషులకయితే జడవకపోదుం. కాని ఆత్మలతో ఆట మనకే ప్రమాదం! మూర్తి మరణంతో ఈ ఇంట్లో దెయ్యాలున్నాయని రుజువయిపోయింది. జీప్‌లో అన్నీ సర్దేసాను. పోదాం పద! ఆ పీలునామాకో నమస్కారం।"

"సారీ కిషోర్! మూర్తి చావుకు కారకులైన వ్యక్తుల్ని వురికంబం ఎక్కించేదాక నేను ఈ ఇట్లోంచి కదలను."

"వాట్ నాన్సెన్స్ యువార్ టాకింగ్! దెయ్యాన్ని వురి త్రాడులో నిలబెడతావా? పిచ్చి మాటలాడక జీప్ ఎక్కు" వర్మ మందలింపుగా అన్నాడు.

"వర్మా! మూర్తిని చంపింది ఆత్మకాదు. మూర్తి వుంటే వాడి ప్రతీమాటకు కట్టుబడేవారు. మీరు నా మాటకు కట్టుబడరు. కనుక మీరు వెళ్ళిపోండి. నేను వుంటాను" రవి దృఢంగా అన్నాడు.

"నువ్వు ఒక్కడివి వుంటావా?"

"యస్!"

వర్మ, కిషోర్, రవిని వచ్చెయ్యమని యెంతగానో బ్రతిమిలాడారు.

కాని అతను తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

చేసేదిలేక ఇద్దరూ తమ సామానులు జీప్‌లో పడేసుకుని, వెళ్ళిపోయారు.

రవి తలుపులుమూసేసి, తనగదిలోకి వెళ్ళిపోయి,పక్క మీద వాలిపోయాడు.

8

తెల్లవారాక లేచి, కాఫీ పెట్టుకుతాగి, డ్రెస్ చేసుకొని, ముందు పోలీస్ స్టేషన్ వెళ్ళాడు.

ఇన్‌స్పెక్టర్‌తో, మూర్తితమతో చెప్పినదంతా చెప్పి, తాము వచ్చిన దగ్గరనుంచి జరిగిన ప్రతి సంఘటనను వివరించాడు.

అతను చెప్పినదంతా విని, చాలా ఆశ్చర్యాన్ని పొందాడు ఇన్‌స్పెక్టర్.

"జగన్నాధమే మూర్తిని చంపాడంటారా?" అని ప్రశ్నించాడు ఆయన.

"నా అనుమానం అదే ఇన్‌స్పెక్టర్!"

"మిస్టర్ రవీ! మీరు చెప్పినదంతా నిజమైతే జగన్నాధాన్ని పట్టేందుకు ప్రయత్నిస్తాను."

రవి ఆయనకి 'థేంక్స్' చెప్పి, శిరీష యింటికి బయలుదేరాడు.

జగన్నాధం, శ్రీనాధ్ ఇంట్లో లేరు.

రవిని చూడగానే శిరీషముఖం వెలిగిపోయింది.

అతను సరాసరి జగన్నాధం గదిలోకి వెళ్ళి కూర్చున్నాడు.

శిరీష అతని ప్రక్కనే కూర్చొని మైకంగా అతన్నే చూస్తోంది.

"శిరీ! మీ ఇంట్లో టేప్ రికార్డర్ వుందా?" రవి ప్రేమగా ఆమె కురులను సవరిస్తూ అడిగాడు.

"ఎందుకూ?" ఆశ్చర్యంగా అడిగింది.

"మన ప్రేమగీతాన్ని టేప్ చేసుకొందామని!" రవి చిలిపిగా అన్నాడు.

అతని అల్లరి చూపులకు కరిగిపోయిందామె.

ఏవేవో తాళాలు వెతికి, ఎలాగో తండ్రి పెట్టె తెరచి, టేప్ రికార్డర్ బయటకితీసి, రవిచేతికి ఇచ్చింది.

ుషరా శిరీ!'' అతను మరి

తేనా?'' అంది శిరీష.

చిన్నగా కన్నుకొట్టి, తల

గటింది.

, రవి టేప్ రికార్డర్ ను ఆన్

ధ్వనులు వినిపించాయి.

ంపు తట్టిన శబ్దం!

ఆ టేప్ తీసి తన జేబులో

ను టేబిల్ పై పెట్టాడు.

., బాండేజ్ చూసి క్షణం

రాగానే "శిరీ! మీఇంట్లో

'' అని ప్రశ్నించాడు.

పంటకాలువలో పడ్డారట.

లింది. అన్నయ్యా, ఆయన

ని ఆ దెబ్బతో చాలా అవ

తానని నన్ను చూడనివ్వ

లోపోసి రవికి అందిస్తూ,

దెబ్బ'' అంది కొంటెగా.

తాగేసి, ఆమెకో గ్లాసు

,

రెండు గ్లాసులు తాగించే

అదే మొదటేమో తాగటం శిరీష తెలివితప్పినదానిలా మంచంపై వాలిపోయింది.

"రవీ! తొలిచూపులోనే నిన్ను లైక్ చేసాను. ఐ లవ్ యూ రవీ" అంటూ ముద్ద, ముద్దగా మాట్లాడ సాగింది శిరీష.

అతను ఆమెను అలాగే వదిలేసి, బయటకి వచ్చాడు.

వీధి గుమ్మంలోకి వచ్చేసరికి, జగన్నాథం యెదురు పడ్డాడు.

మనిషి తూలుతూ నడుస్తున్నాడు.

రవిని చూడగానే గతుక్కుమన్నాడు.

"నువ్వా? ఎందుకొచ్చావ్. మీవూరు పోలేదా?" అని ప్రశ్నించాడు ఆందోళనగా.

రవి చిన్నగా నవ్వాడు.

"జగన్నాథం! అంత తొందరగా ఓటమిని అంగీక రించి పారిపోయే రకంకాదు ఈ రవి. నారాయణభూపతిని రమేష్‌చంద్రని హత్యచేసిన నిన్నూ, నీ కొడుకును ఉరి కంబం ఎక్కించి మరీ వెళతాను. అమాయకుడయిన మూర్తిని బలిగొన్న మీ ఇద్దర్నీ చట్టానికి అప్పగించి కదులుతాను!" రవి కసిగా అని చర, చరా వెళ్ళి పోయాడు.

జగన్నాథం ఏ స్థితిలో వుంటాడో వూహించుకుంటూ పోలీస్ స్టేషన్‌కెళ్ళి ఆ కేప్ ఇనస్పెక్టర్‌కు అందించి, "ఈరాత్రికి నేను చంపబడవచ్చు!" అన్నాడు రవి.

"నో. మరో హత్యను జరగనివ్వను!" ఇన్‌స్పెక్టర్ దృఢంగా అన్నాడు.

రవి, ఆయనతో కొద్దిసేపు మాట్లాడి, ఆ తరువాత

చిన్న హోటల్ లో భోజనం చేసి, సాయంత్రానికి బంగళాకి చేరుకున్నాడు.

9

వీధి తలుపులు దగ్గరగా చేరవేసి, పైకివెళ్ళి తన గది లోకి వెళ్ళాడు రవి. రివాల్వర్ తీసి జేబులో పెట్టుకొని మూర్తి చనిపోయిన స్థలం దగ్గరకు వచ్చాడు!

అక్కడున్న గదుల దగ్గరకి వెళ్ళాడు.

ఎడమవైపు నాలుగో గదిలోకి వెళ్ళాలా? కుడివైపు నాలుగో గదిలోకి వెళ్ళాలా? అనే సందిగ్ధంలో పడ్డాడు కాస్సేపు.

కుడివైపు నాలుగో గదిముందు నేలమీద చీమలుబాగా పట్టేశాయి.

రవి చీమల్ని ప్రక్కకితోసి చూసాడు.

రక్తపు మరక బాగా గడ్డకట్టివుంది.

అతనిలో వుత్సాహం వురకలు వేసింది.

ఆ రక్తం నిన్నరాత్రి తను రివాల్వర్ తో కాల్చిన వ్యక్తిదని గ్రహించాడు అతను. ఆ గది తలుపులు తెరచి లోపలకి నడిచాడు.

ఆగది ముందు వాళ్ళు వెతికినదే!

దాని నిండా చెత్త సామానువుంది.

ఈసారి అతను నేలమీద పరచిన తివాసీని లాగి చూసాడు.

గదిలో ఒకప్రక్క నలుచదరపు పలక వున్నట్టు సన్నని గీతలా చుట్టూవుంది. రవి గోళ్ళతో ఆ పలకని లాగటానికి ప్రయత్నించాడు. కాని రాలేదు. అతను చుట్టూ చూశాడు.

ఒక బాక్సి టేబిల్ క్రింద ఒక ట్రాన్సిస్టర్ కన్పించింది.

రవి దాన్ని బయటకుతీసి, దాని వైర్ తీసే వుద్దేశంతో కవరు విప్పాడు.

అతను కవరు విప్పగానే అందులోంచి ఒక కవరు క్రింద పడింది.

రవి ఆ కవరు చింపి, అందులోంచి ఒక కాయితం, రెండు ఫోటోలు బయటకి తీసాడు.

ఆ కాయితం రాజేష్ చంద్రకు చెందవలసిన ఆస్తి వీలునామా!

రవి కళ్ళు వెలిగిపోయాయి.

ఆ కాయితంమీంచి దృష్టిని ఫోటోలమీదకు మరల్చాడు. ఆ ఫోటోలు చూడగానే అతనికి కళ్ళు తిరిగి నట్లు అయింది.

రవిభార్య జయంతి, నారాయణభూపతి, రమేష్ చంద్ర మూర్తి, మూర్తి అర్ధరాత్రి కలుసుకున్న వ్యక్తి, రవి ఇంట్లో అనాథ బాలుడుగావున్న రాజా వున్నారు ఆ ఫోటోలో. మరో ఫోటోలో జయంతి, రమేష్‌చంద్ర, రాజా వున్నారు.

ఆ ఫోటోలు చూడగానే రవికి జమీందారీ చరిత్ర మబ్బులా విడిపోయింది.

జయంతి యెవరో, మూర్తి యెవరో, రాజా యెవరో తెల్సిపోయింది.

అతను ఆ ఫోటోలని, కాయితాన్ని తిరిగి రేడియోలో పెట్టేసి, కవర్ మూసి, రేడియో వైర్ తో పలక ఎత్తాడు మెట్లు కనిపించాయి.

అతను రివాల్వర్ గట్టిగా పట్టుకొని, మెట్లుదిగి లోపలకు ప్రవేశించాడు.

చిన్న వెలుగురేఖలు ఎక్కడనుంచో లోపలకు పడుతున్నాయి.

అతను నాలుగడుగులు వేసి, స్థాణువునానిలచిపోయాడు.

జగన్నాథం, శ్రీనాథ్ నవ్వుతూ నిలచి ఉన్నారు ఎదురుగా.

శ్రీనాథ్ చేతిలో రివాల్వర్ మెరుస్తున్నది.

"రవీ! రివాల్వర్ క్రిందపడెయ్!" జగన్నాథం గర్జించాడు.

"పడెయ్యకపోతే" రవి నవ్వుతూనే అడిగాడు.

"నీ మొండితనం మాకు తెలుసు. నాన్నా వాళ్ళని తీసుకురా!" శ్రీనాథ్ తండ్రితో అన్నాడు.

జగన్నాథం ఓ వారకు వెళ్ళి జయంతిని, రాజాను తీసుకొచ్చాడు.

శ్రీనాథ్ జయంతికి రివాల్వర్ గురిపెట్టి "యిక పారేస్తావా?" అని అడిగాడు.

రవి తప్పనిసరిగా రివాల్వర్ క్రిందకు జారవిడిచి, "జయా! ఈ రాస్కెల్స్‌కి మీరెలా దొరికారు?" అని అడిగాడు కలవరంగా.

"నీ స్నేహితులు మూర్తి చనిపోయిన సంగతి జయంతితో చెప్పారు. పాపం అన్నచావు. నీకు ఎదురవబోయే మృత్యువును తలచుకొని, పిల్ల జమిందారుతో ఈ వూరిలోకి అడుగుపెట్టి, మా శ్రీనాథ్ కళ్ళబడి, మళ్ళీ మాకే దొరికింది. వైజయంతి, రాజేష్‌చంద్ర ఆరోజు చావు నుంచి తప్పించుకున్నారు. ఇప్పుడు వాళ్ళ జాతకాలు మా చేతుల్లో వున్నాయి. నువ్వు మర్యాదగా ఆ టేప్ ఇచ్చెయ్. అంతేకాదు, వీలునామాకూడా నీకు తెలిసే వుంటుంది. అదికూడా ఇచ్చేస్తే నీ భార్యను, రాజేష్ చంద్రను నీతో పంపిస్తాం!"

జగన్నాథం కొడుకు చేతిలో రివాల్వర్ అందుకొని

వైజయంతికి గురిపెట్టి, "వీలునామా ఇస్తావా? నీ భార్యను కాల్చిపారెయ్యనా" కర్కశంగా అన్నాడు.

"వద్దు. వైజయంతిని చంపవద్దు. వీలునామాఎక్కడ వుందో...." రవిమాటలు పూర్తికాకుండానే 'ఢాం' మని రివాల్వర్ పేలింది.

జగన్నాథం, శ్రీనాథ్ భయంతో అలాగే నిలిచి పోయారు.

పోలీసులు బిలబిలమంటూ లోపలికి ప్రవేశించారు.

జగన్నాథానికి, శ్రీనాథ్‌కు బేడీలు పడ్డాయి.

"మీరెలా రాగలిగారు?" రవి ఆనందంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్‌ను.

"మొదటే చెప్పానుగా, మరో హత్య జరగనివ్వనని! మీరు ఈ బంగళాలోకి వచ్చిన దగ్గరనుంచి నేను నీడలా మిమ్మల్ని వెన్నంటే వున్నాను, మీరు నేను చెప్పినట్లు తలుపుతీసి వుంచడంతో లోపలికి రాగలిగాను"అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"థాంక్యూ, ఇన్‌స్పెక్టర్! సమయానికివచ్చి మమ్మల్ని కాపాడారు!"

"మీకు నేను చెప్పుకోవాలి థాంక్స్, ఈ కేసును పట్టి ఇచ్చినందుకు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నవ్వుతూ.

10

ఆ గదిలో ఇనస్పెక్టర్, రవి, మూర్తి కల్సుకొన్న వృద్ధుడు శంభూ, జయంతి, రాజా, రవి మిత్రులు వున్నారు.

రవి గొంతు సవరించుకొని చెప్ప సాగాడు.

"జగన్నాథం, నారాయణభూపతి, రమేష్‌చంద్ర, రాజేష్‌చంద్ర వేటకు వెళ్ళినపుడు తన మనుషులను వారి

పైకి పంపాడు. అంతా దాడి మొదలెట్టటంతో రాజేష్ చంద్ర ఎలాగో తప్పించుకొని, అక్కడనుంచి పారి పోయాడు. దొరికిన ఆ ఇద్దర్నీ చంపించాడు జగన్నాథం. అయితే అంతకుముందే నారాయణభూపతి, జగన్నాథం పత్రను గ్రహించి, లాయర్ చేత వీలునామా వ్రాయించి దాచాడు. ఈ సంగతి తన కోడలయిన వైజయంతితో చెప్పాడు. వీలునామా వ్రాయించిన విషయం చెప్పాడే కానీ మరేం చెప్పలేదు.

ఆ తరువాత ఆయన చనిపోయాడు. శంభూ కొడుకు మూర్తికి టెలిగ్రాం యిచ్చి రప్పించాడు. చెల్లెలికి కలిగిన కష్టానికి అతను ఎంతగానో కుమిలిపోయాడు. దానికి తోడు వైజయంతిపై నిందలు లేచాయి. ఆమె యెవరినో ప్రేమిస్తోందని జగన్నాథం పుకార్లు పుట్టించాడు. మూర్తి తండ్రిని చెల్లెల్ని తనతో వచ్చెయ్యమన్నాడు.

వైజయంతి ఆఖరుసారిగా కోవెలకి వెళ్ళింది. అక్కడే జగన్నాథం మనుషులు ఆమెను చంపబోతుండగా తప్పించుకొని పారిపోయింది. తర్వాత జయంతిగా నాకు పరిచయమైంది.

జయంతిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అటు మూర్తి చెల్లెలికోసం వేట ప్రారంభిస్తుండగా, ఒక స్టేషన్‌లో రాజేష్‌చంద్ర కనిపించాడు. ఆ పత్రవాడి ద్వారా నారాయణభూపతి, రమేష్‌చంద్రలు ఏమైందీ తెల్సుకొన్నాడు. రజాను హాస్టల్‌లో వుంచాడు.

అనుకోకుండా రెండునెలల క్రిందట మూర్తి నాకు పరిచయమైనాడు. నేను మూర్తిని నా ఇంటికి తీసుకు వెళ్ళాను. నా ఇంట్లో, నాభార్యగా జయంతిని చూసాడు. ఆమెద్వారా వీలునామా గురించి తెల్సుకొన్నాడు. వీలు

నామా వ్రాసిన లాయర్ దురదృష్టవశాత్తు చనిపోవ టంతో, మూర్తి మమ్మల్ని హెల్ప్ కోరాడు. రాజేష్ చంద్రనుకూడా మూర్తి అనాథ బాలుడని చెప్పి తెలివిగా నా ఇంట చేర్చాడు.

ఆ తరువాత మేం నలుగురం ఇక్కడకి వచ్చాం. మూర్తి అర్ధరాత్రి తన తండ్రి శంభూని కలుస్తున్నాను. అప్పటికి నాకు నిజం తెలియదు. కాని ఫోటోలు చూడ గానే నాభార్య జయంతి ఒకప్పుడు రమేష్‌చంద్ర భార్య అని, మూర్తి ఆమె అన్న అని, రాజా రాజేష్‌చంద్ర అని తెలుసుకున్నాను'' అని రవి చెప్పటం పూర్తి చేశాడు.

వైజయంతి కన్నీటితో ఏదో అనబోతుంటే, రవి ఆమెను, రాజేష్‌చంద్రను దగ్గరకు తీసుకుని, ''జయా! నీవు ఎప్పటికి నాదానివి. రాజా మన ఇద్దరికీ కొడుకే!'' అన్నాడు ప్రేమగా.

ఆ దృశ్యం చూస్తున్న శంభూ కన్నులవెంట ఆనంద బాష్పాలు రాలాయి.

—:ఐపోయింది:—